## వైద్యవిధాన పరిషత్ చైర్మన్‌ను కలిసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



4లో

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి


ప్రతి అక్షరం ప్రజలకోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

బుధవారం, 17, ప్రజా జ్యోతి    5 పేజీలు

# నేడు మోహర్రం పండుగ




3లో

## మహనీయుల త్యాగఫలమే మొహర్రం

**జమ్మికుంట, జూలై16( ప్రజా జ్యోతి):** వీర మరణానికి ప్రతికగా నిలిచిన మొహర్రం పండుగ బుధవారం రోజున జరగనుంది. ముస్లింలతో పాటు పీర్ల పండుగ ఇతర మతస్థులు ఆచరించడం సంప్రదాయంగా వస్తోంది. ఇస్లామియా సంవత్సరాదిలో మొదటి నెల విషాదంతో మొదలవుతుంది.. అదే మొహర్రం. మొహర్రం నెల 10వ తారీఖుని "యౌమె అషురా" అని అంటారు.

మోహర్రం పీర్ల పండుగ వెనుక ఉన్న చరిత్ర ఏంటి? సూమారు పద్నాలుగు వందల సంవత్సరాల క్రితం "షామ్" రాజ్యాన్ని ప్రస్తుతం ఇరాక్ గా పిలువబడుతున్న దేశంలో ఆ నేల ఇంకా రుధిర వర్ణంలోనే ఉంది. అక్కడ మొలిచిన గడ్డి లాగితే రక్తపు బోట్లురాలుతుంటాయని ప్రతీతి. అదే కర్బాలా మైదానం షామ్ రాజ్యాన్ని పరిపాలించే యాజీద్ రాజు పరమ క్రూర నియంత. హిజ్రీ శకం 50 సంవత్సరాలు గడిచాక మహ్మద్ ప్రవక్త పెద్ద మనువడు హజ్రత్ ఇమాం హసన్ సామాన్య జీవితం గడుపుతున్న ఇతని భార్య బీబీ జాహేదాకు సంపదలిస్తానని ప్రలోభపెట్టి ఆమెచే విషప్రయేగం చేయించి హజ్రత్ ఇమాం హసన్‌ను హతమార్చాడు.

## హుజురాబాద్ పట్టణంలో అర్ధరాత్రి అగ్ని ప్రమాదం

జమ్మికుంట, జూలై16( ప్రజా జ్యోతి): హుజూరాబాద్ పట్టణంలో సోమవారం అర్ధరాత్రి  భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. హుజురాబాద్ పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గల పండ్ల షాప్స్ కి అగ్ని ప్రమాదం జరుగగా పండ్ల వ్యాపారులతో ఇతర చుట్టుపక్కనున్న వ్యాపారులు నష్టపోయారు.. స్థానికుల కథనం ప్రకారం.. 20 మంది వ్యాపారుల దుకాణాలు, అరటిపండ్ల బండ్లు పూర్తిగా మంటల్లో దగ్ధమయ్యాయి...వెంటనే స్థానికులు ఫైర్ డిపార్ట్మెంట్‌కు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకున్నారు. చిరు వ్యాపారులు మాట్లాడుతూ.. తాము అంబేద్కర్ చౌరస్తా వద్ద జరిగిన ఈ అగ్ని ప్రమాదంలో తమ జీవనోపాధి పోగొట్టుకున్నామని వాపోయారు. కాగా తమను ఆదుకోవాలని ఇరవై దుకాణాల చిరు వ్యాపారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు..



# అగ్ని ప్రమాద బాధితులకు పది వేలు ఆర్థిక సాయం

**అగ్నిప్రమాదంలో కాలిపోయిన షాపులను పునర్నిర్మానానికి కృషి చేస్తా**
**పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచన**
**బాధిత కుటుంబాలకు ప్రభుత్వం లక్ష అందించాలి**
**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**జమ్మికుంట, జూలై16( ప్రజా జ్యోతి):**



హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదంలో పండ్ల దుకాణాలు కాలిపోయిన వ్యాపారులకు అండగా ఉంటానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వారికి హామీ ఇచ్చారు. మంగళవారం అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడారు. అగ్ని ప్రమాద వివరాలను అడిగి తెలుసుకుని, బీఆర్ఎస్ పార్టీ తరఫున సంఘీభావం ప్రకటించారు. బాధితులు అధైర్య పడవద్దని సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పూర్తిస్థాయిలో ఆదుకుంటామన్నారు. అగ్ని ప్రమాదంలో కాలిపోయిన ఆస్తి విలువను అంచనా వేయాల్సిందిగా అధికారులను సూచించారు. సాధ్యమైనంత త్వరగా చిరు వ్యాపారుల సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. చిరు వ్యాపారుల దుకాణాలను పునర్నిర్మించడానికి తన వంతుగా వ్యక్తిగతంగా



ఒక్కో బాధితునికి 10000 ఆర్థిక సాయం అందిస్తానన్నారు. అదేవిధంగా మూడు రోజుల్లోపు ప్రభుత్వం చొరవ తీసుకొని ఒక్కో షాపుకి లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించాలని ఆయన అన్నారు. పునర్నిర్మానానికి ఎంత ఖర్చు అవుతుందో తెలుసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. సంఘటనకు సంబంధించి షార్ట్ సర్క్యూట్ జరిగిందా లేక ఇంకెవరైనా కావాలనే చేశారో తెలుసుకోవాలని పోలీసు అధికారులను విజ్ఞప్తి చేశారు. కాగా అగ్ని ప్రమాదంలో షాపులు కాలిపోయిన విషయం తెలియడంతో సంధ్యానే మహిళ స్పృహ తప్పి పడిపోయింది. విషయం తెలుసుకున్న ఆమెను ప్రభుత్వాసుపత్రిలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పరామర్శించారు. అధైర్యపడవద్దని తప్పక అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి, మొలుగు సృజన పూర్ణ చందర్, తాళ్లపల్లి శ్రీనివాస్, కేస్ రెడ్డి లావణ్య నర్సింగ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# చిరు వ్యాపారులకు ఆర్థికంగా భరోసా ఇచ్చిన వొడితల





**కాలిపోయిన దుకాణాలను పరిశీలించిన ప్రణవ్**
**భాదితులతో మాట్లాడి వారికి ధైర్యం కల్పించిన ప్రణవ్**
**బాధితులకు ఆర్థికంగా న్యాయం జరిగేలా చేస్తా**
**భవిష్యత్తులో శాశ్వత పరిష్కారానికి మార్గం చూపిస్తా**
**నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్**

**జమ్మికుంట, జూలై 16 ( ప్రజా జ్యోతి):**

హుజురాబాద్ పట్టణంలో సోమవారం అర్ధరాత్రి జరిగినటువంటి అగ్నిప్రమాదం చాలా బాధాకరమని నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం అగ్నిప్రమాదం జరిగిన చోటును ప్రణవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా తమ జీవనాధారమైన షాపులను కోల్పోవడం జరిగిందని ప్రణవ్ ముందు ఆవేదన చెందగా వారికి నేనున్నా అని ధైర్యం చెప్పి ఓదార్చారు. అగ్ని ప్రమాదానికి సంబంధించిన కారణాలను చిరు వ్యాపారస్తులతో, అధికారులతో మాట్లాడి,బాధితులకు న్యాయం జరిగేలా మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వంతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. సుమారు 35 దుకాణాలకు సంభందించి షాపులు పూర్తిగా దగ్ధం అయ్యాయని, స్థానిక అధికారులకు నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలని నివేదిక వచ్చిన తర్వాత నష్ట పరిహారం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. చిరు వ్యాపారస్తులు ఎవరు ఆందోళన చెందవద్దని ప్రభుత్వం వారిని అదుకుంటుందని భరోసా కలిగించారు.

# మూడు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్ వాడి కేంద్రలకు పంపండి

**మల్లాపూర్ జూలై 16, ప్రజాజ్యోతి:**

మల్లాపూర్ మండలంలోని కుస్తాపూర్ గ్రామంలో అంగన్ వాడి పిల్లలతో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు పల్లికొండ వనిత,జెల్ల మమత మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం అంగన్వాడి బాట నిర్వహించినట్లు తెలిపారు. మూడు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలను అంగన్వాడి సెంటర్ కు పంపించగలరని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం భాగ్య,ఆశ వర్కర్లు, పంచాయతీ కార్యదర్శి మురళి, మాజీ సర్పంచ్ సరికేల లక్ష్మీ-మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.





# చిరు వ్యాపారులకు అండగా సబ్బాని వెంకట్

## అర్ధరాత్రి హుజురాబాద్ లో భారీ అగ్ని ప్రమాదం

**జమ్మికుంట, జూలై16( ప్రజా జ్యోతి):**



హుజురాబాద్ పట్టణంలోని, అంబేద్కర్ కూడలి వద్ద సోమవారం అర్ధరాత్రి ఆకస్మాతుగా సంభవించిన షార్ట్ సర్క్యూట్ వలన జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో చిరు వ్యాపారులైన పండ్లబండ్ల దుకాణాలన్నీ దగ్ధం అయి బూడిదగా మారాయి. వ్యాపారులకు చెందిన తోపుడు బండ్లు, గుడారాలు, ఇతర వ్యాపార సామాగ్రి పూర్తిగా దగ్ధం అయ్యాయి.. హుజురాబాద్ లో జరిగిన ప్రమాద విషయం ఉదయం 2 గంటలకు హైదరాబాద్ లో ఉన్న ప్రముఖ సామాజిక వేత్త సబ్బాని వెంకట్ కు తెలిసిన వెంటనే వ్యాపారులకు తన అనుచరుల ద్వారా సానుభూతిని తెలిపారు.. తక్షణమే బాధితులకు అండగా ఉండాలని నిర్ణయించుకుని మంగళవారం ఉదయం ఒక్కొక్కరికి 5,000/- చొప్పున వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం ప్రకటించారు...హైదరాబాద్ లో వ్యక్తి గత పనుల కారణంగా రాలేకపోతున్నాని బాధను వ్యక్తపరుస్తూ, ఈ వారంలో 18 వ తేదీన స్వయంగా వచ్చి బాధితులను కలుస్తాను అని తెలిపారు.

## ముత్తారం ప్రాథమిక సహకార సంఘంలో యూరియా అందుబాటులో.. పి .ఎస్ .సి చైర్మన్ అల్లాడి యాదగిరిరావు

**ముత్తారం జులై ,16 (ప్రజా జ్యోతి)**



మంగళవారం రోజు ముత్తారం వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ పి.ఏసీ.ఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరి రావుతో కలిసి ప్రాథమిక సహకార సంఘాలో స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ప్రస్తుత నేపథ్యంలో 80 మెట్రిక్ టన్నుల యూరియా స్టాకు ఉన్నట్లు వారు తెలిపారు. ఈ యూరియా ను మండల రైతులు వినియోగించుకోవాలని అన్నారు ఈ సందర్భంగా పి.ఎస్సి.ఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, మండల రైతులు కావలసిన ఎరువులను వినియోగించుకోవాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందుబాటులో ఉండి ఎరువులను అందజేస్తామని అన్నారు.

# హర్షవర్ధన్ను ఘన సన్మానించిన గ్రామ స్పెషల్ ఆఫీసర్

**మల్లాపూర్ జూలై16,ప్రజాజ్యోతి:**

మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన గణపతి హర్షవర్ధన్ రాజు ఇటీవలే అండర్ 12 రన్నింగ్ పోటీల లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి ప్రశంసా పత్రం స్వీకరించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ చిట్టాపూర్ ప్రత్యేక అధికారి ఎంపిఓ జగదీశ్వర్ ఆధ్వర్యంలో ఘన సన్మానించారు.ఈమేరకు వారు మాట్లాడుతూ మారుమూల గ్రామమైన చిట్టాపూర్ నుండి రాష్ట్రస్థాయి క్రీడాకారుడిగా ఎదగడం అభినందనీయమని గ్రామస్తులు అందరూ గర్వించాలని చిట్టాపూర్ క్రీడ చరిత్రలో ఇదొక నూతన అధ్యాయమని హర్షవర్ధన్ క్రీడా స్ఫూర్తిని అందరూ ఆదర్శంగా తీసుకొని క్రీడల పట్ల రాణించాలని వారు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో గిరిధవార్ సురేష్,పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, కారోబార్ సత్యనారాయణ,మాజీ ఎంపీటీసీ మైసలక్ష్మి, దేవ ప్రసన్న, లైన్మెన్ శంకర్, విష్ణువర్ధన్ రాజు, రఘు, అంజరాజ్, అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# నేడు మోహర్రం పండుగ

(మొదటి పేజీ తరువాయి..)

ఇస్లాం మత దురహంకారి అయిన యాజీద్ రాజు ఇస్లాం మతానికి వ్యతిరేకంగా అల్లాహ్ ఆదేశాలను పాటించకుండా అక్కడి ప్రజలకు వివిధరకాలుగా చిత్రహింసలకు గురి చెస్తూ ఉంటాడు. యాజీద్ పెట్టె బాదల నుండి తమకు విముక్తి కల్పించాలని ఇస్లాంనుఅల్లాహ్ ఆదేశాలను పరిరక్షించాలని మదీనాలలో ఉంటున్న మహ్మద్ ప్రవక్త చిన్న మనవడు హజ్రత్ ఇమాం హుస్సేన్ కు "కూఫి" రాజ్యానికి రావలసిందిగా అక్కడి ప్రజలు ఆహ్వానం పంపుతారు. అక్కడి ఆహ్వానం అందుకున్న హజ్రత్ ఇమాం హుస్సేన్ ముందు వారి బాబాయ్ కుమారుడైన హజ్రత్ ముస్లిం (రజి)ను అక్కడికి పంపి కర్బాలా ప్రజలకు అల్లాహ్ సందేశాలను తెలియజేయగా ఎంతో మంది కర్బాలో ప్రజలు విశ్వాసులుగా పరివర్తన చెందారు. ఇది నచ్చని యాజీద్ రాజు పగబట్టి ముస్లిం (రజి)ను వారి భార్య పిల్లల్ని సేవకులను హతమారుస్తారు. ఇస్లాం మత విశ్వాసులను మట్టు పెట్టాలన్న ధ్యేయంతో ఉన్న వారి సంఖ్య పెరిగింది. విశ్వాసులకు అవిశ్వాసులు పెట్టే బాధలను భరించక హజ్రత్ ఇమాం హుస్సేన్ కు మదీనా నుండి కర్బాలాకు రావల్సిందిగా అక్కడి ప్రజలు కొరుకుంటారు. అక్కడి ప్రజల బాధలను తీర్చడానికి హజ్రత్ హుస్సేన్ కుటుంబసభ్యులు మరియు మిత్రులు 72 మందితో ఒక్క బృందంలా ఏర్పాడి మొహర్రం నెలలో కర్బాలా ప్రాంతానికి వస్తారు. వారు వేళ్ళే దారిలో దైవాజ్ఞను అనుసరించి "ఫిరాత్" తటాకం దగ్గర గూడారాలు వేసుకుని అవిశ్వాసులను ఎదుర్కొనెందుకు సిద్దపడ్డారు, హజ్రత్ హుస్సేన్ కర్బాలా వచ్చిన విషయం తెలిసిన రాజు యాజీద్ ఎక్కడ తన ప్రజలు అల్లాహ్ సందేశాలను ప్రవచనాలు విని విశ్వాసులుగా మారి తన రాచరికానికి తుదిముట్టిస్తారని భయపడి ఆ 72 మంది పై యుద్ధం ప్రకటిస్తాడు. అక్కడి రాజు... "పశుపక్ష్యాదులకు నీరు అందివ్వమని విశ్వాసులకు మాత్రం త్రాగు నీరు ఇవ్వరాదని" హుకుం జారీ చేశాడు. దాహంతో అలమటిస్తూ వెళ్ళిన ఒక్కొక్కరిని అవిశ్వాస శత్రు సైనికులు హత మార్చారు. త్రాగునీటికై యుద్ధం కొనసాగింది. హజ్రత్ హుస్సేన్ ను హతమార్చాలనే పన్నాగం పన్నిన యాజీద్ వర్గీయులు యాజీద్ సైనికాధికారి ఇబ్నేసాద్ సుమారు లక్షమంది సైన్యంతో కర్బాలా మైదానంలో తొమ్మిది రోజులపాటు భీకర పోరాటంలో హజ్రత్ హుస్సేన్ బృందాన్ని చుట్టుమట్టి ఎటువంటి ఆయుధాలు లేని విరికి వివిధ రకాలుగా చిత్రహింసలు గురిచేస్తూ హజ్రత్ హసన్ కుమారుడు హజ్రత్ ఖాసింతో సహ ప్రతి విశ్వాసిని కిరాతకంగా బాణాలు, ఈటెలతో గురి చూసి హతమార్చారు. ధీరత్వంతో శత్రువులకు ఎదురొడ్డి నిలిచి పొరాడుతున్న హజ్రత్ ఇమాం హుస్సేన్ శత్రుబాణాలు జల్లెడ పట్టాయి. ఒంటిపై గాయాలతో నెత్తురొడుతూ గుర్రం పై నుంచి నేలపై పడి రక్తపు మడుగులోనే నమాజు చేయ సంకల్పించాడు. ఎంతటి విపత్కర పరిస్థితుల్లోను నమాజ్ (ప్రార్ధన ) చేయడం మరువని హజ్రత్ హుస్సేన్ యుద్ధం జరుగుతున్న సమయంలో నమాజ్ చేస్తుండగా శత్రుదాడికిలోనై కర్బాలా మైదనంలో శిరచ్చేదనం చేస్తారు. ఇది మొహర్రం పదోతేదిన జరగడంతో ఆ రోజును షహదత్ (శోకతప్తదినం)గా పాటించడం ఆనవాయితి. ఇస్లాంను



పరిరక్షించేందుకు అల్లాహ్ ప్రసన్నత కోసం మదీనా నుండి కర్బాలాకు వచ్చి యుద్ధంలో వీరమరణం పొందిన వీరి త్యాగలను స్మరించుకుంటు ప్రతి సంవత్సరం జరుపుకునే పండుగ మొహర్రం.

### మోహర్రం పండుగ కి ఏ విధంగా ఉండాలి ?

మొహర్రం నెలలో మొదటి పదిరోజులు ముస్లింలు ఎలాంటి ఆడంబరాలు, శుభకార్యలు చేయడానికి ఇష్టపడరు. మొహర్రం 9,10 తేదిలలో ఉపవాసాలు పాటించి హజ్రత్ హుస్సేన్ మనశ్శాంతి కోసం ప్రార్ధన చేస్తారు. చివరి రోజు "షహదత్" నాడు తమ ఇళ్లలో తయారు చేసిన షర్బత్( తీయని క్షీర పానీయం)ను కొత్త కుండలో పోసి పిల్లలు పెద్దలకు పంచుతారు. పీర్లను (ఆలం) అషురుఖానా (సావడి)లో ప్రతిష్టిస్తారు. అదే ప్రాంగణంలో అగ్నిగుండం (అలావా) ఏర్పాటు చేస్తారు. షహదత్ రోజున పీర్లను చెరువులో నిమజ్జనం చేస్తారు. ఈనెల మొహర్రం పదో తేదీన హజ్రత్ ఇమామ్ హుస్సేన్ (రజి)అమరగతులైన రోజును పురస్కరించుకొని పీర్లను ఎత్తడం, మాతం చేయడం (గుండెలు బాదుకోవడం), పెడబొబ్బలు పెట్టి ఏడవడం, నిప్పుల్లో దూకడం మొదలైనవి చేస్తుంటారు. ఆయన ఏ ఉద్దేశం కోసం అయితే అమరగతి పొందారో ఆ విషయాన్ని విస్మరించి, ఇలాంటి అర్ధం పర్ధం లేని ఆచారాల్లో చిక్కుకుపోతున్నారు. దైవ మార్గం అమరగతి పొందిన వారు సజీవులని దివ్య ఖురాన్ లో పేర్కొనడం జరిగింది. కాబట్టి జీవించి ఉన్న వారికి మాతం (గుండెలు బాదుకోవడం) చేయకూడదు. పీర్లను ఎత్తడం ఊరేగించడం, దట్టిలు సమర్పించడం మొదలైనవి షిర్క్ (బహుదైవారాధన) కిందికి వస్తుంది. మొహర్రం నెలలో పెళ్లిళ్లు జరుపకూడదని అంటుంటారు. ఇది కూడా మూఢనమ్మకమే. అన్ని నెలలు,అన్ని దినాలు దైవానివే, అన్ని మంచి రోజులే. ఇస్లాంలో మూఢాచారాలకు, మూఢనమ్మకాలకు చోటు లేదు. కాబట్టి ముస్లింలు ఈ విషయాన్ని గుర్తించి వారి ధార్మిక బాధ్యతను గుర్తెరిగి మహా ప్రవక్త ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహివసల్లం చూపిన మార్గాన్ని అనుసరించినట్లయితే నిజమైన లోకకళ్యాణం జరుగుతుంది...

## బిస్లరీ వాటర్ ప్లాంట్ ను సందర్శించిన స్రవంతి జూనియర్ కళాశాల విద్యార్థులు

### విద్యార్థులకు సందేశాత్మక విజ్ఞానాన్ని అందించడమే లక్ష్యం

### కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు

**జమ్మికుంట, జూలై16( ప్రజా జ్యోతి):**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంట లోని బిస్లరీ వాటర్ ప్లాంట్ ను స్రవంతి జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సర విద్యార్థులు మంగళవారం సందర్శించినట్లు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు తెలిపారు.. ఈ సందర్భంగా కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు మాట్లాడుతూ బిస్లరీ వాటర్ ప్లాంట్ సందర్శించిన సందర్భంగా విద్యార్థులకు వాటర్ బాటిల్స్ తయారీ, ప్యాకేజింగ్ ప్రక్రియ గురించి తెలుసుకున్నారని తెలియజేశారు. కార్మికులు సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణంలో ఎలా పని చేస్తారో విద్యార్థులు పరిశీలించారని అన్నారు... మామూలు బోర్ వాటర్ నుండి వివిధ దశల ద్వారా



పరిశోధన పరీక్షల ద్వారా శుద్ధిచేసి వాటర్ బాటిల్స్ లోకి మార్చే ప్రక్రియ విధానం తో పాటు వాటర్ బాటిల్స్ వాడడం ద్వారా కలిగే ప్రయోజనాలతో పాటు కాలి బాటిల్స్ ఎక్కువ రోజులు వాడడం ద్వారా ఏర్పడే చెడు అంశాల ను విద్యార్థులకు తెలియజేశారు.. వాటర్ ప్లాంట్ లో కార్మికుల కంటే ఎక్కువగా యంత్రాల పనిచేస్తున్నాయని, భవిష్యత్తులో శ్రామిక శక్తి కంటే యాంత్రిక శక్తితోనే ఎక్కువ వస్తువులు ఉత్పత్తి అవుతాయని విద్యార్థులకు సూచించారు..పట్టణ ప్రాంతాల నుండి గ్రామీణ ప్రాంతాలకు కూడా వాటర్ బాటిల్స్ ఎలా వ్యాప్తి చెందయో భవిష్యత్ లో నీటి వినియోగం ఎలా ఉండబోతుందో విద్యార్థులకు వివరించారు..ఈ వాటర్ ప్లాంట్ సందర్శన విద్యార్థుల కు సందేశాత్మక, ఆసక్తికరమైన విజ్ఞానాన్ని అందించిందని విద్యార్థులు తెలిపారు.. ఈ కార్యక్రమంలో స్రవంతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నడిపెల్లి శ్రీనివాసరావు, డైరెక్టర్లు కొండ విజయ్,రహమాన్, అధ్యాపకులు దేవేందర్ రావు, దొరబాబు, సమ్మయ్య,ిషన్, కుమార్, శ్రావణి,విద్యార్థులు పాల్గొన్నారు.

## శాకంబరీ అవతారంలో వాసవి మాత

### వివిధ రకాల కూరగాయలతో అమ్మవారిని అలంకరించిన భక్తులు

### ఆలయంలో గోరింటాకు ఉత్సవం నిర్వహించిన మహిళలు





**జమ్మికుంట, జూలై16 (ప్రజా జ్యోతి) :** జమ్మికుంట పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో మంగళవారం అమ్మవారు శాకంబరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాడ మాసంలో ఏకాదశి కి ముందు దశమి రోజున అమ్మవారిని శాఖాంబరి అవతారంలో అలంకరించడం ఆనవాయితీగా వస్తుందని ఆలయ అర్చకులు రామచంద్రరావు తెలిపారు. మంగళవారం అమ్మవారికి మహిళా భక్తులు భారీ ఎత్తున తరలివచ్చి వివిధ రకాల కూరగాయలతో అమ్మవారిని భక్తిశ్రద్ధలతో అలంకరించి మురిసిపోయారు. అనంతరం అమ్మవారి జీవిత చరిత్రను భక్తులందరూ ఏకాగ్రతతో పారాయణం చేశారు. అంతేకాకుండా లలితా పారాయణం చేసి గోరింటాకు మహోత్సవాన్ని మహిళలందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసవి మాత భక్తులు వాసవి వనిత క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులైనారు. ఈ కార్యక్రమంలో వాసవి మాత ఆలయ ధర్మకర్తలు ముక్క జయంతి- జితేందర్ దంపతులు, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా పీర్ల పండుగ సంబరాలు

**జమ్మికుంట,జూలై 16 ( ప్రజా జ్యోతి):**

జమ్మికుంట మండలంలోని మడిపల్లి ఆకుషాపూర్ శాంతినగర్ గ్రామంలో మనంగా పీర్ల పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. కుల మాతాలకతీతంగా జరిగే పీర్ల మోహర్రం పండుగను ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు భక్తులు మాట్లాడుతూ హస్సేన్,హుస్సేన్ అన్నదమ్ములు శత్రువులతో వీరోచితంగా పోరాడి ప్రాణాలు అర్పించిన ముస్లిం వీరుల త్యాగానికి ప్రతీకగా మోహర్రం పండుగను జరుపుకుంటున్నారు. 9 రోజులపాటు నిర్వహించే ఈ పండుగలో ప్రతిరోజు ఊదుపోగలు దప్పుమోతలతో చర్ల కోలలతో దులో దులా అంటూ పీరిలను ఊరేగింపు చేస్తారన్నారు. ముఖ్యంగా జలీల్ అంకుష్ చాంద్ పాషా పీర్ల ను అమితంగా ఆరాధిస్తారన్నారు. చావుడి నుండి వీరీలను బయటకు తీసినప్పుడు ముందుగా జలీల్ ను బయటికి తీస్తారు. ఆ తరువాత మేకపోతులు, గొర్రెపోతులను, బలి ఇచ్చిన తరువాత జలీల్ పాషా పీర్ను ఎత్తుకొని బలి ఇచ్చిన రక్తంలో దునికి చావడి ముందు ఉన్న అగ్నిగుండంలో పీరీలను ఎత్తుకొని దప్పుల మోతల నడుమ గుండం లోనికి దునుకుతారు. ఆ తరువాత అగ్ని గుండం చుట్టూ దూల ఆటలు ఆడి గ్రామాలలోకి పీరీలను తిప్పుతారు. ఈ యొక్క కార్యక్రమంలో జలీల్ పాషా, అంకుష్ పాషా, చాందు పాషా, బెస్త రాజయ్య, అప్పల శ్రీధర్, వంశీ, సాయి, ఓంకార్ ప్రదీప్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ , బిఆర్ఎస్ మైనార్టీ నాయకులవి మతిలేని వ్యాఖ్యలు

**లికరీంనగర్ అభివృద్ధి కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ ని అన్ని పార్టీల నేతలు కలుస్తారు.. అందులో తప్పేముంది..?**

**లికాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్డీఏ బిజెపి ప్రధాని మోదిని ఎందుకు కలుస్తున్నారు..?**

**లిస్వార్ధ రాజకీయాల కోసం మతాన్ని అడ్డుపెట్టుకొని , ముస్లిం సమాజాన్ని రెచ్చగొట్టడానికి కాంగ్రెస్ బిఆర్ఎస్ లు ప్రయత్నిస్తున్నాయి..**

**బిజెపి మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ వ్యాఖ్యలు...**

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**



కరీంనగర్ అభివృద్ధి కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను అన్ని పార్టీల నేతలు కలుస్తుంటే, కొంతమంది కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలు అక్కసు వెళ్లగకుతున్నారని , తమ స్వార్ధ రాజకీయాల కోసం బండి సంజయ్ కుమార్ పై పనికిమాలిన విమర్శలు చేస్తూ ముస్లిం సమాజాన్ని రెచ్చగొట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని , దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ అన్నారు. మంగళవారం కరీంనగర్లో ఆయన కరీంనగర్లో మాట్లాడుతూ ఈద్గా, మసీదుల విషయంలో బండి సంజయ్ కుమార్ మాట్లాడిన వ్యాఖ్యలను కాంగ్రెస్, బి ఆర్ ఎస్ నేతలు వక్రీకరించి ముస్లిం సమాజాన్ని రెచ్చగొట్టడానికి ప్రయత్నాలు చేయడం మంచిదిక దన్నారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి అన్ని వర్గాల ప్రజలు, ఇతర పార్టీల నేతలు కలుస్తున్నారన్నారని, ఇందులో ముఖ్యంగా కరీంనగర్ అభివృద్ధి కోసం సహాయ సహకారాలు అందించాలని కేంద్ర మంత్రిని కోరుతు అనేకమంది విజ్ఞప్తులు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎన్డీఏ బిజెపి ప్రధాని మోదీని ఎందుకు కలుస్తున్నారో అలాగే ఇతర పార్టీల నేతలు కూడా కేంద్రమంత్రి బండి సంజయ్ ని కలిస్తే దాన్ని కూడా రాజకీయం చేయడం అవివేకమన్నారు. ఇందులోకేవలం ఎంఐఎం , బిజెపి టార్గెట్ గా కాంగ్రెస్, బి ఆర్ ఎస్ నేతలు పనిగట్టుకుని విమర్శలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. బి ఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీ లు పరస్పరం విమర్శలు చేసుకునే పరిస్థితుల్లో లేరని, రెండు పార్టీలు కలిసిపోయాయని, కేవలం బిజెపి లక్ష్యంగా పనికిమాలిన రాజకీయాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ నేతలకు మతిభ్రమించి పనికిమాలిన వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ఎంఐఎం ల కే స్నేహపూర్వక బంధాలు ఉన్నాయని , అందుకే పనిగట్టుకొని బిజెపి పై, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆశీస్సులతోనే కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్ని వర్గాల అభివృద్ధి శ్రేయస్సు కోసం కృషి చేశారని, అందుకోసమే రెండవసారి కూడా భారీ మెజారిటీతో గెలుపొందారన్నారు. కాంగ్రెస్, టిఆర్ఎస్ నేతలు మత రాజకీయాలు చేయడం మానుకోవాలని, స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం ముస్లిం సమాజాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేయవద్దని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపిమైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సమీ పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరుకలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎరుకలకు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చి సముచిత స్థానం కల్పించాలని తెలంగాణ ఎరుకల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కేంసారపు సమ్మయ్య మంగళవారం ప్రకటనలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా గత సర్కారు ఎరుకల కులానికి రాజకీయంగా ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అయినా రాజకీయ ప్రాధాన్యత ఇచ్చి పలు చైర్మన్లు డైరెక్టర్ రాజకీయంగా స్థానిక సంస్థలలో అవకాశం కల్పించి



ఉన్నతికి సహకరించాలన్నారు. అలాగే రాజకీయంగా ఎరుకల కులస్తులు ఎదిగితేనే వారికి తమ హక్కులపై పూర్తి అవగాహన వస్తుందని అన్నారు. గత ప్రభుత్వం ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేయలేదని, ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని రూ, 1000 కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకోవాలన్నారు. మా ఓట్లను రాజకీయాలకు వాడుకున్నారని మా కుల అభివృద్ధికి సహకరించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు రాష్ట్రంలో అధికారంలో ఉందని మా ఓటు బ్యాంకును రాజకీయంగా వాడుకున్నారే తప్ప మా అభివృద్ధికి ముందుకు రాలేదని ఇప్పటికైనా కార్పొరేషన్ ఏర్పాటు చేసి నామినేటెడ్ పదవుల కేటాయించి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# అగ్ని ప్రమాదంలో నష్టపోయిన చిరు వ్యాపారులకు పోలీసుల ఆర్థిక చేయూత

**ఆర్థిక సాయం అందజేసిన ఏసిపి శ్రీనివాస్ జి**



**జమ్మికుంట, జూలై16( ప్రజా జ్యోతి):** హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా ఎదురుగా ఉన్న పండ్ల షాప్స్ లో మంగళవారం ఉదయం జరిగిన అగ్ని ప్రమాదంలో ఆర్థికంగా నష్టపోయిన చిరు వ్యాపారులకు హుజురాబాద్ పోలీసు శాఖ అండగా నిలిచింది. అగ్ని ప్రమాదం లో పూర్తిగా నష్టపోయిన నిరుపేద కుటుంబాలను గుర్తించి హుజురాబాద్ డివిజన్ ఏసిపి శ్రీనివాస్ జి మంగళవారం సాయంత్రం తన కార్యాలయం వద్ద 10 మంది అగ్ని ప్రమాద బాధితులను గుర్తించి ఒక్కొక్కరికి తక్షణ సహాయంగా రూ. 3000 చొప్పున మొత్తం 30,000 నగదును అందజేశారు. అగ్ని ప్రమాదం సంభవించి చిరు వ్యాపారుల జీవనోపాధి లేకుండా పోవడం అత్యంత బాధాకరమని, తమ వంతుగా ఆర్థిక సాయం చేయడం జరిగిందని తెలిపారు. అగ్ని ప్రమాదం జరిగిన తీరుపై సమీపంలోని సీసీ కెమెరాలు ఆధారంగా పూర్తిస్థాయి దర్యాప్తుకు చేస్తామని విద్యుత్ ఘాతం అయితే ప్రభుత్వపరంగా ఆదుకునేలా సహకరిస్తామని, ఏదైనా కావాలని చేసినట్లయితే ఎంతటి వారినైనా విడిచి పెట్టేది లేదని ఎసిపి శ్రీనివాస్ జి హెచ్చరించారు. బాధితులు మనోవేదనకు గురికాకుండా, ఆర్థికంగా కృంగిపోకుండా ఉండేందుకే సబ్ డివిజన్ పోలీసుల సహకారంతో బాధితులకు ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని ఎసిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్, జమ్మికుంట టౌన్ సిఐలు బొల్లం రమేష్, వి రవి, సబ్ డివిజన్ ఎస్ఐలు, అగ్నిప్రమాద బాధితులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో నష్టపోయిన చిరు వ్యాపారులను ప్రభుత్వం ఆదుకోవాలి

**వారికి తక్షణమే ఆర్థిక సహాయం అందియ్యాలి**

**సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు రామారపు వెంకటేష్**



**జమ్మికుంట, జూలై16( ప్రజా జ్యోతి):** హుజురాబాద్ పట్టణంలో అగ్ని ప్రమాదానికి గురై నష్టం పోయినా చిరు వ్యాపారులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు రామారపు వెంకటేష్ కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. హుజురాబాద్ పట్టణంలో భారీ అగ్ని ప్రమాదం హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద సోమవారం రాత్రి షార్ట్ సర్క్యూట్తో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుందని 20 మంది చిరు వ్యాపారుల దుకాణాలు, అరటిపండ్ల బండ్లు, ఇతర సామాగ్రి పూర్తిగా మంటల్లో దగ్ధమయ్యాయని, దీనితో ఉపాధితో కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆర్థిక సహాయం అందివ్వాలని వెంకటేష్ డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు రాము, సాగర్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# విష జ్వరాలుపట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి

**సుల్తానాబాద్,జూలై16 ( ప్రజా జ్యోతి):**

విష జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గర్రెపల్లి ప్రాథమిక వైద్యాధికారి, అనుదీప్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కాట్నపల్లి గ్రామంలో వైద్య బృందం ఆధ్వర్యంలో పైరంత్రం స్ప్రే, డ్రైనేజీలలో అబేట్ స్ప్రే, క్లోరినేషన్ తో పాటు. పాగింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యాధికారి అనుదీప్ ఎంపీడీవో దివ్య దర్శను రావు మాట్లాడుతూ కాట్న పెల్లి గ్రామంలో వ్యక్తికి డెంగ్యూ పాజిటివ్ నిర్ధారణ కావడం వల్ల వైద్య సిబ్బంది ఇల్లు ఇల్లు తిరుగుతూ ఫీవర్ సర్వేచేసి నీటి నిల్వ వల్ల దోమలు తయారై అవకాశముంటుందని , విష జ్వరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త లు తీసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమం లోపంచాయతీ కార్యదర్శి శంకర్. డాక్టర్ పరహా, సూపర్ వైజర్ వెంకట రెడ్డి, ఏఎన్ఎం. కవిత, . సత్యం. ఆశాలు. విజయ, లావణ్య. అంగన్వాడీలు కనక లక్ష్మి, స్వప్న, గ్రామ పంచాయతీ సిబ్బంది వెంకన్న లతోపాటు పలువురు పాల్గొన్నారు.



# వైద్యవిధాన పరిషత్ చైర్మన్‌ను కలిసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల ప్రతినిధి : జూలై 16 ( ప్రజాజ్యోతి ) :**

తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డా. అజయ్ కుమార్ ని మంగళవారం రోజున జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ మేరకు రాయికల్ ప్రైమరీ హెల్త్ సెంటర్ కు పూర్తి స్థాయిలో కమ్యూనిటి హెల్త్ సెంటర్ గా జీవో వచ్చినా దానికి తగిన బడ్జెట్,హెడ్ ఆఫ్ అకౌంట్ రాలేదని,స్టాఫ్ రిక్రూట్ మెంట్ కూడా జరగలేదని, సిబ్బంది అందరూ డిప్యూటేషన్ పైన విధులు నిర్వర్తిస్తున్నారు అని,ఇప్పుడు జరగనున్న బధిలీలలో వైద్యులు,పారా మెడికల్ స్టాఫ్ ల్యాబ్,ఎక్స్ రే, ఈ.సి.జి తదితరులు రాయికల్,జగిత్యాల ఆసుపత్రి నుండి బదిలీ అయ్యే అవకాశం ఉన్నందున ప్రత్యేక శ్రద్ధ వహించి రాయికల్ పట్టణం లో,జగిత్యాల లో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు,పారా మెడికల్ సిబ్బంది యధా విధిగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని వైద్య విధాన పరిషత్ కమిషనర్ డా.అజయ్ కి ఇవ్వడం జరిగింది అని అన్నారు. కమిషనర్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు.



# కస్తూర్బా గాంధీ పాఠశాలకు గడియారం వింతరణ

**సుల్తానాబాద్ జూలై 16 (ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ గ్రామ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గణిత ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న శైలజ తన తండ్రి జ్ఞాపకార్థం కొరకు తన తల్లి లక్ష్మీ చేతులమీదుగా గోడగడియారాన్ని మంగళవారం పాఠశాలకు అందజేశారు సేవ దృక్పథంతో ముందుకు వచ్చిన శైలజ లక్ష్మిని పాఠశాల బృందం ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ స్వప్న ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



# ఐపీఎస్ పాఠశాల విద్యార్థుల పొలం బాట

**సుల్తానాబాద్,జులై 16 ( ప్రజా జ్యోతి ):**

రైతే దేశానికి వెన్నుముక అని, దేశంలో 75 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు. ఆహారం ఉత్పత్తికి రైతులు పడే శ్రమను ప్రత్యక్షంగా చూసేందుకు స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఐదో తరగతి విద్యార్థులు మంగళవారం ఉపాధ్యాయులతో కలిసి పొలం బాట పట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ మాట్లాడుతూ, పుస్తకాలతో కుస్తీ పట్టి, ఆ తరగతి గదులకే పరిమితం కాకుండా, వ్యవసాయ జీవనం, తమ ప్రాంతంలో పండే పంటలను విద్యార్థులకు వివరించడానికి, క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడానికి పంట పొలాలకి తీసుకెళ్లామని, ఈ రోజుల్లో పిల్లలకు వ్యవసాయం పట్ల అవగాహన లేకుండా పోతుందని, పిల్లలకు ప్రత్యక్షంగా వరి నాటు వేసే విధానాన్ని చూపించడానికి తీసుకొని రావడం జరిగిందని అన్నారు. వ్యవసాయంపై విద్యార్థి దశ నుంచి అవగాహన ఉండాలని అన్నారు. విత్తనాలు చల్లి వరి నాటు నుండి పంట చేతికి ఎలా వస్తుందో విద్యార్థులకు వివరించామని అన్నారు. విద్యార్థులు పొలంలో స్వయంగా నాట్లు వేశారు. రైతులు పడే కష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని క్రితిక మాట్లాడుతూ, రైతులు, మా తల్లిదండ్రులు



మనం రోజు తినే అన్నం కొరకు పంట పొలాల్లో ఎలా కష్టపడుతున్నారు, మనం తినే అన్నం ఎలా వస్తుంది అనే విషయంపై మా ఐపిఎస్ స్కూల్ యాజమాన్యం నిర్వహించిన ప్రోగ్రాం వలన తెలుసుకున్నామని, స్కూల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట



**సుల్తానాబాద్ జూలై 16 (ప్రజా జ్యోతి)**

మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ కొత్తపేట అంగన్వాడి కేంద్రంలో ప్రారంభించారు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాల నుండి విద్యార్థులతో పాటు పిల్లలు, తల్లులతో కలిసి ఐసిడిసి సూపర్వైజర్ రాజేశ్వరి అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రాజేశ్వరి మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని కోరారు చిన్నపిల్లలకు అంగన్వాడి కేంద్రాల్లో



పోషక విలువలతో కూడిన మంచి ఆహారాన్ని అమ్మనుమర్పించే విధంగా వండి పెట్టడం జరుగుతుందని ఆటపాటలతో చిన్నారులకు ప్రి స్కూల్ విద్యను అందిస్తాం అని తెలిపారు. చిన్ననాటి నుండి ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తూ మెలికలను నేర్పిస్తామని అని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో ప్రతి నెల పిల్లల ఎత్తు బరువులను తూకం వేసి వారికి ఎలాంటి పోషక ఆహారాలను అందించాలి అని తల్లితండ్రులకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. అందువలన ప్రతి ఒక్కరు చిట్టి చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు తప్పకుండా పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఆకుల విజయలక్ష్మి కల్లేపల్లి సుగుణ మంద సులోచన పాఠశాల ఉపాధ్యాయులు తో పటు పలువురు పాల్గొన్నారు

## అల్ఫోర్స్ విద్యార్థికి తెలంగాణ రాష్ట్ర కరాటేలో బంగారు పతకం,జాతీయ పోటీలకు ఎంపిక

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**

కరాటే క్రీడ ద్వారా ఆత్మరక్షణ పొందవచ్చని, ప్రపంచంలో ప్రత్యేకమైన స్థానం ఉన్నదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా? వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్కు చెందిన విద్యార్థి తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో బంగారు పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవ్వడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలలో కరాటే క్రీడకు చాలా విశిష్టత ఉన్నదని, ఈ క్రీడలో చాలా విభాగాలు ఉన్నాయని, ప్రతి విభాగానికి ప్రత్యేకత ఉన్నదని చెప్పారు. చాలా దేశాలలో కరేటేకు ప్రాముఖ్యత ఇవ్వడమే కాకుండా దానిని జాతీయ క్రీడగా భావిస్తారని చెప్పారు. పాఠశాలలోని విద్యార్థులకు కూడా కరాటే పట్ల పట్టు సాధింపచేయడానికై నిపుణులైన కరాటే శిక్షకులచే శిక్షణ ఇప్పిస్తున్నమని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో కరాటే క్రీడలో ఎన్నో మార్పులు వస్తున్నాయని ఆ మార్పులనింటిని కూడా విద్యార్థులకు తెలియజేస్తూ అందులో పాల్గోనేలా ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు.ఇటివల కాలంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఇందిరా గార్డెన్స్లో నిర్వహించినటువంటి రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో పాఠశాలకు చెందినటువంటి పి. శ్రేయన్నారయణ్, 5వ తరగతి, అండర్-9 విభాగంలో కరాటేలోని కుమేటే విభాగంలో బంగారు వతకం,కరాటే విభాగంలో రజత పతకం గెలుపొందడమే కాకుండా త్వరలో హరియణాలో నిర్వహించబోయే జాతీయస్థాయి పోటీలకు సైతం ఎంపికవ్వడం చాలా గొప్ప విషయమని హర్షం వ్యక్తం చేస్తు విజేతకు పుష్పగుచ్చాన్ని అందజేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## స్మృతి మందిర పనులను పరిశీలించిన ఎంపీ

**రెంజల్ ప్రజా జ్యోతి జూలై 16 :**



ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు హెడ్గేవార్ జన్మస్థలం అయినటువంటి కందకుర్తిలో నిర్మాణం చేపడుతున్న స్మృతి మందిర నిర్మాణ పనులను నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పరిశీలించారు. మంగళవారం రెంజల్ మండలంలోని కందకుర్తి గ్రామంలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్మాణం జరుగుతున్నటువంటి స్మృతి మందిరం నిర్మాణ పనులను ఎంపీ పరిశీలించి, పనులను మరింత వేగవంతం చేయాలన్నారు. స్మృతి మందిరాన్ని స్ఫూర్తి మందిరంగా నిర్మాణం చేయడం జరుగుతుందని, అలాగే స్కంద ఆలయ నిర్మాణ పనులను కూడా పరిశీలించారు. ఆయన వెంట బిజెపి రాష్ట్ర నాయకులు వడ్డీ మోహన్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మేక సంతోష్, బిజెపి మండల అధ్యక్షుడు గోపికృష్ణ, నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీధర్, మాజీ వైస్ ఎంపీపీ యోగేష్,మాజీ ఉప సర్పంచ్ యోగేష్, బిజెపి నాయకులు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## గ్రామపంచాయతి కార్మికుల బకాయిలు విడుదల చేయడము హర్షనీయం

### తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దాసు

**నిజామాబాద్, జులై 16 ప్రజా జ్యోతి (బ్యూరో):**

గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల పెండింగ్ బకాయిలు 150 కోట్ల పై చిలుక రూపాయలను విడుదల చేయడాన్ని హర్షిస్తున్నట్లుగా తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతి వర్కర్స్(ఐఎఫ్టియు ) యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దాసు తెలిపారు. మంగళవారం నగరంలోని ద్వారకా నగర్ లోని ఐఎఫ్టియు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాసు మాట్లాడుతూ.. సఫాయి కార్మికులు ప్రజారోగ్యం కోసం తపించి పనిచేస్తున్న విషయం రాష్ట్ర ప్రభుత్వం గమనములో పెట్టుకుని, ప్రతినెల సకాలంలో వేతనాలు అందించాలని ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో ఉన్న గ్రామపంచాయతీ కార్మికులందరినీ యుద్ధ ప్రాతిపదికన క్రమ బద్దీకరించాలని పిఎఫ్, ఈఎస్ఐ చట్టాలను వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కెసిఆర్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేపట్టిన నిర్లక్ష్యం చేసిందని, సమ్మె సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పంచాయతీ కార్మికులకు సంపూర్ణ మద్దతు పలికి అధికారం చేపట్టగానే సమస్యలు పరిష్కరిస్తామని మాట ఇచ్చారని ఆయన తెలిపారు . గ్రామపంచాయతీ వుద్యోగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మంత్రులను అధికారులను కలిసి వినతి పత్రాలను అందించడం కూడా జరిగిందని, అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న పంచాయతీ కార్మికుల సమస్యలను విశాల దృక్పథంతో పరిష్కరించాలని దాసు రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి జనత గంగాధర్, నాయకులు యస్ .సుధాకర్, దాల్మలకి పోశెట్టి, ఐఎఫ్టియు నాయకులు శివకుమార్, టి.రాజు తదితరులు పాల్గొన్నారు.

